విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, నవంబరు 2025

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- పెండిగ్‌లో ఉన్న రూ.6400 కోట్లు విడుదల చేయాలి
- విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు వలరాజు , బందెల నాసర్ జీ

విశాలాంధ్ర- బనగానపల్లె: విద్యారంగ సమస్యలు కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర 19వ రోజు శనివారం బనగానపల్లె పట్టణం చేరుకుంది. తాహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో బనగానపల్లె ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చందు ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అకాడమీ క్లియర్ నిర్వహించడంలో పూర్తిగా విఫలమైనారన్నారు. ఫీజు రీయిమెంట్స్ బకాయిలు రూ.6400 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు చనిపోతున్నారని ఇంటర్ డిగ్రీ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకులు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బీటెక్ కాలేజ్ బనగానపల్లి పట్టణంలో ఏర్పాటు చేస్తానన్న హామీని నెరవేర్చాలన్నారు. ఈ

కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళాయి స్వామి, బండి చలపతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం, మస్తాన్వలి, పనింద్ర నంద్యాల అన్నమయ్య చిత్తూరు జిల్లా కార్యదర్శి ప్రతాప్, మాధవ్, ప్రవీణ్, ఆంధ్ర యూనివర్సిటీ నాయకులు అభిషేక్ చరణ్, నంద్యాల జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీపీఐ బనగానపల్లె , అవుకు మండల కార్యదర్శి శివయ్య, నాగాంజనే యులు , విద్యార్థి నేతలు రాజేష్, శేష, కిరణ్, మహేష్, సంతోష్, మనోజ్ శ్రావణ్, సుధీర్, భూపాల్ ,సుమంత్ కుమార్, విజయ్ రాజ్, బాలు, ప్రశాంత్ , విజయ్ బబ్లు సునీల్ పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రెండు వారాల క్రితం కురిసిన వర్షాలతో మొక్కజొన్నలు తడిసి కుళ్ళి రంగు మారి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఏఐకేఎస్ కార్యాలయంలో మండల ఏఐకేఎస్ నాయకులు వినయ్,పెద్దయ్య, సూర్యనారాయణ, వెంకటరమణ తదితరులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొక్కజొన్న సాగు చేసి దిగుబడి చేతికొస్తున్న దశలోకురిసిన వర్షాలు రైతన్నను నిండా ముంచాయన్నారు. కలవటాల గ్రామంలోనే 150మంది రైతులు పంటను నూర్పిడి చేసి కలాలో ఆరబోసిన దాదాపు రూ.3వేల క్వింటాళ్ల మొక్కజొన్నలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో రంగు మారి మొలకలు వచ్చి దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో రంగు మారిన మొక్కజొన్నలను వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారన్నారు. పంట నష్టం గురించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంకు ఆ గ్రామ బాధిత రైతులు తరలివచ్చి మొక్కజొన్నలు కొనేలా చూడాలని కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేసిన పట్టించుకోలేదన్నారు. నేటి వరకు ఏ అధికారి కూడా గ్రామానికి వచ్చి కలాలలో ఆరబోసిన మొక్కజొన్నలను చూడలేదని కనీసం బాధిత రైతుల కష్టాలను అడిగి తెలుసుకోలేదన్నారు. రైతుల కష్టాలను అధికారులు గాలికి వదిలేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి మొక్కజొన్న బాధిత రైతులను ఆదుకునేలా కనీస మద్దతు ధర క్వింటా రూ.3వేలతో ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కంబగిరి స్వామి, చంటి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే బస్సు యాత్ర : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - బెతంచర్ల: విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారా నికి తలపెట్టిన బస్సు యాత్ర శనివారం బెతంచర్లకు చేరు కుంది. బెతంచర్లలో నిర్వహించిన బస్సు యాత్ర ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్న ఉదయ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షత, కార్యదర్శులు వల రాజు, నాసర్‌జి లు మాట్లాడుతూ బస్సు యాత్ర అక్టోబర్ 22 వ తేదీ ఇచ్చాపురం నుండి నవంబరు 12 వ తేదీ హిందూ పురం వరకూ సాగే ఈ ప్రయాణంలో భాగంగా బెతంచర్లలోని ఎంజేపీ నందు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండిగ్‌లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ ఆపాలని, పేద విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేసే జీఓ నంబర్ 77 ను రద్దు చేయాలనీ, పీజి కామన్ సెట్ విధానాన్ని రద్దు చేయాలని,విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించి,పెరుగుతున్న ధరలకు అనుగుంగా మెష్ చార్జీలు మూడు వేల రూపాయలకు పెంచాలని, ప్రతి మండలంలో జూనియర్ కాలేజీల్, ప్రతి నియోజక వర్గంలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీలు ఏర్పాటు చేయాలని, ఇంటర్, డిగ్రీ,విశ్వ విద్యాలయాల్లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ బస్సు యాత్రలో ఎస్టీయు జిల్లా కార్యదర్శి అజం బేగ్, రాష్ట్ర సహయ కార్యదర్శిలు మాస్తాన్, నాగ భూషణం, కుళాయిస్వామి, ఉపాధ్యక్షులు ఫని ధర్, బండి చాలపతి, రాష్ట నాయకులు మాధవ్, ప్రవీణ్, మహిళా నాయకురాలు మౌళిక, హరిక, జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, నాయకులు ప్రదీప్, మధు, ఖదీర్ వలి, ఎల్ల కృష్ణ, రాము, గోపి, బాలు, అశ్లం, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు దస్త గిరీ, తిరుమలేశులు పాల్గోన్నారు.

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పెద్దహసన్(69) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ నియోజకవర్గ టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి శనివారం గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. మృతుని కుటుంబానికి భూమా కుటుంబం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, కాటసాని రామిరెడ్డి, శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మం, చిన్నహసన్ (బూషి), జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు రెండు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి అబ్దుల్ కలాం శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అర్పిల ద్వారా మండల అబ్జర్వర్స్‌కు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ట్రైనింగ్ వలన ఉపాధ్యాయుల బోధన విషయాలలో లోపాలను సవరించడానికి అబ్జర్వ్‌కు కేటాయించిన స్కూళ్లను సందర్శించి ఉపాధ్యాయులు మెరుగైన బోధన చేయడానికి సలహాలు సూచనలను ఇస్తారని తెలిపారు. టీచ్ టూల్‌లో భాగంగా అబ్జర్వ్ రెండు నెలల్లో 16 సార్లు స్కూళ్లను సందర్శిస్తారని తెలిపారు. శిక్షణ వల్ల ఉపాధ్యాయులకు ఉత్తమ, నాణ్యమైన బోధన చేయడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్పిలు పాండురంగారెడ్డి, డానియేల్, సిఆర్‌పి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆత్మకూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఆత్మకూరు షహబుద్దీన్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం టీడీపీ నాయకులు యుగందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను దృష్టిలో వుంచుకొని, చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు చూసి సహకార సంఘం నుండి వారికి సహాయం చేయాలనే ఆలోచనతో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు డి.విష్ణు వర్ధన్ రెడ్డిని కలిసి ఆత్మకూరు సహకార సంఘంకు రుణాలు క్రింద రూ.కోటి మంజూరు చేయవలసిందిగా ఆయన స్వగృహం నందు గౌరవప్రదంగా కలిసి కోరారు.

ఘనంగా ఆర్ట్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పద్మావతినగర్ నందలి ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. శనివారం ముఖ్య అతిథులుగా డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ శ్రావణి, పాఠశాల డైరెక్టర్స్ కళ్యాణ్ కుమార్, కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల పిల్లల యొక్క సృజనాత్మకతను వెలికి తీయవచ్చన్నారు. పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను మారుతున్న కాలానికనుగుణంగా వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ తామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

నీతి నిజాయితీ ఈఓ సొంతం : సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ తనను ఎటువంటి డబ్బులు ఇవ్వమని అడగలేదని ఇంటి ముందు ఉన్న డ్రైనేజీని శుభ్రంగా ఉంచుకోమని సలహా ఇచ్చినట్లు శిరివెళ్ల మెట్ట వద్ద నివసిస్తున్న గాదంశెట్టి సుబ్రహ్మణ్యం శనివారం విలేకరులతో స్పష్టం చేశారు. తన గురించి రాసే వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారు తన అభిప్రాయం తీసుకోకుండానే పోస్టులు పెడుతున్నారని తన ఇంటి ముందు డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతూ రోడ్డుపై పారుతుండగా ఈవో అశ్విని కుమార్ తన విధి నిర్వహణలో భాగంగా స్నేహపూర్వకంగానే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోమని తనకు సలహా ఇచ్చారని అన్నారు. సిరివెళ్ల గ్రామపంచాయతీ ఆఫీస్ వద్దకు పిలిచి నా ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజీ కాలువ నిండి రహదారిపైకి పొంగిపొర్లుతూ దుర్వాసన వెదజల్లుతుండగా శుభ్రం చేసుకోవాలని సూచించారని గాదంశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానికంగా అందుబాటులో లేని కారణంగా కొద్ది రోజులు ఆలస్యం అయినప్పటికీ తాను తన ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ కాలువను గ్రామపంచాయతీ వారి నోటీసుల వరకు రాకుండానే శుభ్రం చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత విలువలు కలిగి ఉత్తమ అధికారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధాకరమైన విషయం అని అన్నారు. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గతంలో ఎవరూ చేయలేనంత డ్రైనేజీ శుభ్రత పనులు అతి తక్కువ కాలంలోనే ఈఓ చేశారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

నిరుద్యోగ యువతి మృతికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని కేజీ రోడ్‌పై నిత్యం ప్రజలతో వాహనాలతో రద్దీగా ఉండడం జరుగుతుందని అయితే ప్రమాద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చెయ్యాలని, బస్సు ప్రమాదానికి గురై మృతి చెందిన యువతి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, సరైన నిబంధనలు పాటించని పెట్రోల్ బంక్‌లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి పట్టణ కార్య దర్శి శ్రీనివాసులు సంబంధిత అధికారులను కోరారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీపీఐ నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కర్నూలు - గుంటూరు రహదారిపై ప్రమాద హెచ్చరిక బోర్డులు , స్పీడ్ బ్రేకర్‌లు లేకపోవడంతో ప్రతి రోజూ ఆత్మకూరు నుంచి కర్నూలు వెళ్ళే ఆర్టిసి బస్సులు అతి వేగంగా పట్టణంలో వెళ్ళటం వల్ల అమయాకులు ప్రజలు త్రీవ గాయాలపాలై, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆత్మకూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు పోలీస్ స్టేషన్ ప్రక్కన వున్న పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోసుకోని స్కూటిపై రోడ్ పైకి వస్తున్న యువతినీ అతి వేగంగా స్కూటిని ఢీకోవడంతో ఆమె అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయిందన్నారు. ఈ ఘటన పై పూర్తి విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలని అదేవిధంగా పోలీస్ స్టేషన్ ముందర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ప్రభుత్వ నిబంధనలు పాటించని యజమాని పై కఠిన చర్యలు తీసుకొవాలని, భాదిత కుటుంబానికి ఇరవై ఐదు లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుగంధర్ గౌడ్ ,రాము చెంచయ్య, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నవంబర్ 12వ తేదీన వైసీపీ నిర్వహించనున్న ప్రజా ఉద్యమం జయప్రదం చేయాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని వ్యతిరేకంగా నవంబర్ 12వ తేదీన వైసీపీ నిర్వహించనున్న ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ని శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర్ రెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల పరిధిలో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో పట్టణానికి చెందిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించినట్లు పాఠశాల నిర్వహకులు తెలిపారు. కోవెలకుంట్ల పట్టణంలోని జూనియర్ కళాశాల పెద్ద గ్రౌండ్‌లో రెండు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో 12పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌లో క్రికెట్, చెస్, కోకో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, జంప్ రోప్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన సెయింట్ జోసెఫ్ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కోవెలకుంట్ల ఎంఈఓ వెంకటసుబ్బయ్య హాజరై క్రీడాకారులకు మెడల్స్ ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని భవిష్యత్తులో క్రీడల ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనీ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

విశాలాంధ్ర-అవుకు: అవుకు పట్టణ శివారులో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తాము అని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులు భరత్ రెడ్డి, శంకరన్ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్వామి వారి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన వారికి అర్చకుడు ఆల్వ కొండ శంకర్ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరము వారు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన వారు ఆలయ ప్రాంతంలో కోనేటి నిర్మాణానికి కావలసిన సదుపాయాలను సమకూరుస్తామని అన్నారు. హిందూ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించడంలో తమ వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన వారికి అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు.

రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రి పల్లి గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై శ్యామల చెట్ల మిట్ట వద్ద శుక్రవారం రాత్రి రెండు సిమెంట్ లారీ ట్యాంకర్లు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో రెండు వైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. రాత్రి 8 గంటల సమయంలో రెండు లారీలు మిట్ట పైకి ఎక్కలేక మధ్యలోనే అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రెండు వైపులా వాహనాలు కిలోమీటర్ల మేరా నిలిచిపోయాయి. కొలిమిగుండ్ల నుండి సిమెంటు తీసుకు వెళుతున్న రెండు లారీ ట్యాంకర్లు మార్గమధ్యలోని కనకాద్రి పల్లి గ్రామ సమీపంలో మెట్టపైకి రాలేక ఒక లారీ నిలిచిపోగా అదే క్రమంలో మరో లారీ వచ్చి దాని పక్కనే నిలిచిపోయింది. దీంతో తాడపత్రి, అనంతపురం, మరోవైపు కొలిమిగుండ్ల బనగానపల్లి నంద్యాల, జమ్మలమడుగు వైపు వెళ్లే వాహనాలు రెండువైపులా నిలిచిపోవడంతో ప్రయాణికులు రాత్రివేళ తీవ్ర ఇక్కట్లు పడ్డారు. కొందరు లారీ డ్రైవర్లు ప్రయాణికులు చొరవ తీసుకొని ఒక సిమెంట్ లారీ టాంకర్ మిట్ట పైకి వెళ్లేలా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దీంతో యధావిధిగా రాకపోకలు సాగాయి.

ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గడివేముల : కర్ణాటక సంగీతానికి, కన్నడ సాహిత్యానికి, అనర్గళమైన సేవలందించి, కులమత బేధాలు లేని సమాజాన్ని కోరిన మహనీయుడు శ్రీ భక్త కనకదాసు 538 జయంతి వేడుకలను బిలకల గూడూరు గ్రామంలో కురువ సంఘం నాయకులు వారు ఘనంగా నిర్వహించారు. శనివారం కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకం సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతురాజు యుగంధర్ ప్రసాద్, ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు డీలర్ రామకృష్ణ, కురువ సంఘం నాయకులు ,పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లభ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని కస్తూరిభా పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న సుష్మప్రియ అదృశ్యమైన సంఘటన అందరికి విదితమే. శనివారం పాఠశాల ఆవరణంలోనే ఆచూకి లభ్యమైంది. దీంతో అధికారులు,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సుష్మప్రియ శుక్రవారం ఉదయం పాఠశాల నుండి చెప్పకుండా వెళ్ళిపోయింది. విద్యార్థిని కనిపించక పోవడంతో తల్లి, దండ్రులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. విద్యార్థిని అదృశ్యంపై పోలీస్ అధికారులు,పోలీసులు 30గంటల పాటు వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థి అదృశ్య విషయం తెలుసుకున్న ఆర్‌జేడీ శ్యాముల్,జిల్లా ఏపీసీ ప్రేమనాధ కుమార్,జీసీడీఓ నాగసువర్చల,డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్ పాఠశాలను సందర్శించి విద్యార్థిని విషయంపై ఎస్ఓ, ఉపాధ్యాయినీలు,సిబ్బందిని విచారించారు. ఎస్ఓ, ఉపాధ్యాయనీల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని అదృశ్యం జరిగిందన్నారు. ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేసామన్నారు. పాఠశాల పనితీరుపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు. చివరకు అదృశ్యమైన విద్యార్థిని వివిధ ప్రాంతాలలో తిరిగి వచ్చి కస్తూరిభా కళాశాల పైన మేడ పైన ట్యాంకు వద్ద దాక్కొని ఉంది. సిబ్బంది మేడ పైన చూడగా ట్యాంకు వెనక దాక్కొని ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సురేష్,జయప్పలు పాఠశాలకు చేరుకొని విద్యార్థిని సుష్మప్రియను,తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళి విచారణ చేపట్టారు. విద్యార్థిని అదృశ్యం వెలుగు చూడటంతో జిల్లా అధికారులు, పోలీసులు, విద్యాశాఖ అధికారులు,పాఠశాల సిబ్బందిలో ఉన్న ఉత్కంటత వీడి హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.

రాయల్టీ ఎత్తివేయాలని ధర్నా చేసిన కార్మికులు

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలంలోని పలుకూరు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన రాయల్టీ చెక్ పోస్ట్ వద్ద పలుకూరు గనులకు సంబంధించిన ట్రాక్టర్ యజమానులు లారీ యజమానులు గని కార్మికులు పెద్ద ఎత్తున ట్రాక్టర్లు నిలువువేసి ధర్నాకు దిగారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాయల్టీ చెక్ పోస్ట్ లను సుధాకర్ ప్రైవేట్ కంపెనీ దక్కించుకుంది. రాయల్టీలను ప్రైవేటు పరం చేయడానికి గని కార్మికులు వ్యతిరేకిస్తూ పలుకూరు క్రాస్ రోడ్డు వద్ద ట్రాక్టర్లు లారీలు రోడ్డుకు అడ్డంగా నిలిపివేసి ధర్నాకు దిగారు. ప్రైవేటు కంపెనీకి సంబంధించిన రాయల్టీ చెక్ పోస్ట్ వద్ద కార్మికులకు మధ్య గొడవ జరగడంతో ట్రాఫిక్‌కి అంతరాయం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడంలేదని ప్రైవేటు కంపెనీకి రాయల్టీ అధికారాలను ఇవ్వడం వల్ల వారు ఎక్కువగా వసూలు చేస్తున్నారని ఈ రాయల్టీ విధానాన్ని ఎత్తివేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపివేయడం వలన ఇటు బనగానపల్లెకు వచ్చే వాహనాలు అటు కర్నూలుకు వెళ్లే వాహనాలు ఎక్కువ అవ్వడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చాలాసేపు ట్రాఫిక్ అంతరాయం కలగడం వలన బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ మరియు సిఐ మంజునాథరెడ్డి లో కలగజేసుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో గణికి సంబంధించిన కార్మికులు ట్రాక్టర్ యజమారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లారీ సిమెంట్ ట్యాంకర్‌పై నుండి పడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : లారీ సిమెంట్ ట్యాంకర్ పైన నుండి క్రిందపడి డ్రైవర్ నక్క గురు ప్రసాద్(30) మృతి చెందిన సంఘటన మండలంలోని కలవటాల గ్రామ పరిధిలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో శనివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన నక్క గురు ప్రసాద్ (30) ఫ్యాక్టరీలో ప్యాకింగ్ ప్లాంట్ సమీపంల సిమెంట్ ట్యాంకర్‌పై నుండి కింద పడి మృతి చెందాడు. అమ్మాయపీర్ కంపెనీలో ట్యాంకర్ డ్రైవర్‌గా గురు ప్రసాద్ పనిచేస్తున్నాడు. సిమెంట్ లోడ్ కోసం ఫ్యాక్టరీలోకి వచ్చిన గురు ప్రసాద్ ట్యాంకర్ పైకి ఎక్కి ట్యాంక్ పైకప్పు తగిలించే సమయంలో జారీ ప్రమాదవశాత్తు కింద చెయ్యి విరిగి తలకు తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు పోలీసులతో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

నేడు ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ రాక

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల జిల్లా ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఉదయం 11గంటలకు నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కాలేజీలో జరుగుతుందని ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునెప్ప, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు హాజరవుతారని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ సమావేశం చాలా ప్రాధాన్యతతో కూడినది కాబట్టి ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు, అనుబంధ జిల్లా సంఘాల బాధ్యులు, మండల, నియోజకవర్గ ఏఐటీయూసీ బాధ్యులు ముఖ్యమైన ఏఐటీయూసీ శ్రేణులు సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగుల వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాల కార్యచరణ రూపొందించబడుతుంది కావున తప్పక జిల్లా ఆఫీస్ బేరర్స్, నియోజకవర్గం నాయకులు బాధ్యతతో సమయానికి మీ ప్రాంతాల నుండి ఇచ్చిన సంఖ్య ప్రకారం తప్పక హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, బోధన, బోధనేతర సిబ్బందికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆల్ మేవా, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వివిధ యాజమాన్యాల పరిధిలో నడుపుతున్న ఎయిడెడ్ పాఠశాలల్లో సుమారు 2,200 మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని, వీరందరికీ ఎన్టీఆర్ హెల్త్ ట్రస్ట్ ద్వారా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, రాష్ట్ర బాధ్యులు మొహమ్మద్ రఫీ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు అస్మద్దీన్, మహబూబ్ బాషా, నందిరెడ్డి, కృష్ణ, అన్వర్ అలీ, అబుబకర్ , హుస్సేన్ తదితరులు వినతిపత్రం అందజేశారు.

ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన బీసీ ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని కొండ పేటలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ మేరకు గుత్తేదారునికి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. వీలైనంత త్వరగా ఆలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 09, నవంబరు 2025

జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఆదోని పట్టణంలో ఈ నెల 10న ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వంపనగౌడ్ తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరు సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వంపనగౌడ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న అన్ని రకాల పంటలు అధిక వర్షాలకు నష్టపోవడం జరిగిందని, ఉల్లి పంటకు సంబంధించి గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు అప్పులు పాలు కావడం జరిగిందని, ప్రభుత్వం నష్టపోయిన ఉల్లే రైతులకు హెక్టర్‌కు రూ.50 వేల నష్టం పరిహారంగా ఇస్తామని కేవలం మాటలు చెప్పి చేతులు దులుపుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో పత్తి రైతులను ఆదుకోవడానికి ఈ నెల 18, 19 తేదీల్లో ఆదోనిలో రాష్ట్రస్థాయి పత్తి సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కాబట్టి ఈ కార్యక్రమానికి పత్తి రైతులు అధికంగా పాల్గొని, సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కేసీ జబ్బర్, మొబ్బంజయ్య, బీపీ వెంకటేష్, సీపీఐ నాయకులు రంగన్న, భాస్కర్ యాదవ్, రాజీవ్, విరుపాక్షి, నర్సింలు, మల్లికార్జున గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మనుషులంతా ఒక్కటేనని చాటిన భక్త కనకదాసు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: మనుషులలో వివిధ కులాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒకటే అని చాటిన వ్యక్తి శ్రీ భక్త కనకదాసు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. శనివారం ఉదయం శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భక్త కనక దాసు మంచి గాయకుడు అని 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతా వాదిగా గుర్తింపబడ్డారని వారు పాడిన, రచించిన గేయాలను అందరూ స్వాగతించార న్నారు. తన కీర్తనల ద్వారా భక్తి తత్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు అన్నారు. ఆ కాలంలో చిన్న కులాల వారిని చిన్నచూపు చూసేవారని, దానిని అధిగమించి ఆయన అందరి మన్నలను తన భక్తి గీతాల ద్వారా సాధించారని, భక్తితో భగవంతుని దర్శనం సాధించిన వ్యక్తి అని, కులాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే దానికి కట్టుబడి అందరి మన్ననలు పొందారన్నారు. అతనిని ఆదర్శంగా తీసుకొని అందరూ అభివృద్ధిలోకి రావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఎలా నడుచుకోవాలి, సమస్యలపట్ల ఎలా స్పందించాలి, భక్తి తత్వం తదితర అంశాలన్నీ ఆయన ద్వారా నేర్చుకో వలసిన అంశాలని జాయింట్ కలెక్టర్ వివరించారు. బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటు న్నామని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిం దని, వాటన్నిటిని బీసీ సామాజిక వర్గం వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ భక్త కనకదాసు 16వ శతాబ్దంలో మహోన్నత వ్యక్తిగా కీర్తింపబడ్డారని తెలుపుతూ ఆయన జీవన కాలంలో జరిగిన సంఘటన లను, కృష్ణ తత్వములను వివరించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ , కురువ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, గొర్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, గొర్ల సొసైటీ డైరెక్టర్ మద్దిలేటి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య, కురువ సంఘం డైరెక్టర్ వెంకట రాముడు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రంగస్వామి, మహిళా అధ్యక్షులు లీలమ్మ, పత్తికొండ శ్రీనివాసులు, శివ నారాయణ రవికుమార్, ధనుంజయుడు, రామచంద్రుడు, దుర్గన్న, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అజయ్ బాబు త్వరగా కోలుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: సీపీఐ సీనియర్ నాయకులు అజయ్ బాబు త్వరగా కోలుకో వాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవా ధ్యక్షులు పి.రామ చంద్ర య్య కోరారు. అనారోగ్య దృష్ట్యా పట్టణంలోని పూజ నర్సింగ్ హెూమ్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న పి.రామచంద్రయ్య హాస్పిటల్‌కి వెళ్లి పరామ ర్శించారు. అజయ్ బాబును అనారోగ్య సమస్యలపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అజయ్ బాబును పరామర్శించేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలు పరా మర్శించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, విశా లాంధ్ర ఉమ్మడి కర్నూలు అడ్వర్ టైజ్‌మెంట్ ఇంచార్జీ నాగరాజు, విశాలాంధ్ర ఆదోని రూరల్ విలేకరి చిగిలి ఈరన్న, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, కౌల్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మదిరి ఎల్లప్ప, ఆంజనేయ, సత్య నారాయణ, నల్లన్నలు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అవగాహన

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల యందు హెడ్‌మాస్టర్ నీలకంఠ ఆధ్వర్యంలో శనివారం మలేరియా, డెంగ్యూ విష జ్వరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి చిన్న వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు ఎలా ప్రబలుతాయో వివరంగా తెలియజేస్తూ వాటి బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగు నీరుని నిల్వ ఉంచకుండా చేయడం, దోమతెరలను, వేప పొగను వాడ డం, హ్యాండ్ వాష్ చేసుకోవడం వంటి సూచనలను తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఉపాధ్యాయులు మారుతి పాల్గొన్నారు.

హెూన్నూరు వీఆర్ఏ మూకప్ప మృతి

విశాలాంధ్ర - హెూళగుంద: మండలంలోని హెూన్నూరు వీఆర్ఏ ముకప్ప గుండెపోటుతో శనివారం మృతి చెందినట్లు వీఆర్వో సురం ఆంజనేయులు తెలిపారు. సీనియర్ వీఆర్ఏ ముకప్ప రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతుల సమస్యలు పరిష్కారానికి ఎంతో కష్ట పడ్డారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలతో పాటు భూ రీసర్వే, ఇతర పనులను రైతుల దగ్గరకు చేరేవరకు కృషి చేశారని అన్నారు. వీఆర్ఏ మూకప్ప భార్య గాదలింగమ్మకు మట్టి ఖర్చులకు రూ.25వేలు చెల్లించామని అన్నారు. కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. వీఆర్ఏ మూకప్పకు పూలమాలలు వేసి వీఆర్ఏ సంఘం, రెవెన్యూ సంఘం నాయకులు పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు భీమ, సిద్ధ లింగప్ప, నరసమ్మ, వీరమ్మ, జయప్ప, గాది, టీడీపీ నాయ కులు కొడాలి వేణు, శ్రీను, కిరణ్, వైకాపా నాయకులు పల్లె ఈరన్న, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమిత సంఖ్యలో ప్రయాణీ కులను ఎక్కించుకొని సురక్షి తంగా గమ్యం చేర్చా లని మండల ఎస్సై వేణుగోపాల్ రాజు సూచించారు. శనివారం ఆటో ఓనర్లను, ఆటో డ్రైవర్లతో ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధన ప్రకారమే ప్రయా ణికులను ఆటోలో ఎక్కించుకొని వాహనాలను జాగ్రత్తగా నడిపాలని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు మద్యం సేవించి ఆటో లను నడపరాదని అలాగే కచ్చితంగా ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని. స్కూల్ విద్యార్థులను తీసుకువెళ్లే టప్పుడు ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి ఆటోలు నడపాలని ఆయన వారికి సూచనలు సల హాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటోల ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

గీతాంజలి నర్సింగ్ కళాశాలలో ఫుడ్ మేళా

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: స్థానిక గాయత్రి ఎస్టేట్స్ లోని గీతాంజలి నర్సింగ్ కళాశాలలో శనివారం ఫుడ్ మేళా నిర్వహించారు. పాఠ్యాం శాల్లో భాగంగా నిర్వ హించిన ఈ మేళాలో మొదటి సంవత్సరం నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫుడ్ మేళా నందు వివిధ రకాలైన ఇన్ గ్రీడియన్స్ తో రకరకాల వంటలు తయారు చేశారు. ఇందులో విట మిన్స్, కాల్షియం, ఐరన్ తదితర పదార్థాలు ఎవరికి ఎంత నిష్పత్తిలో రోజువారి ఆహారంలో తీసుకోవాలనే అనే అంశంపై అవగాహన కల్పిం చారు. కళాశాల అధినేత పెరుగు విజయ్ వర్ధన్ రెడ్డి పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించి, విద్యార్థులను అభినందించి నారు. కార్యక్రంలో కళాశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి, తరగతి కో-ఆర్డినేటర్ సురేఖ, కళాశాల భోధనా సింబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పందికోనలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పడుతోందని విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్లికార్జున నాయుడు, రవికుమార్, నారాయణస్వామి, ఉచ్చురప్ప, ఆదినారాయణ, నాగేష్, రామచంద్ర, పాండు, కుశలన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - నందవరం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని హెచ్ఎం బీఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 17 హ్యాండ్ బాల్‌కు సి.గీతాంజలి, అండర్-14కు శివాజీ, అండర్-17 హకీకి సి.అమృత, పవర్ లిఫ్టింగ-53 కేజీలా విభాగంలో అండర్-17 హెచ్. జగన్ ఎన్నిక అయ్యారన్నారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యా యులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్, సూరజ్‌లను అభినందించారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్,శేఖరప్ప, బసవరాజ్, ఎల్లప్ప, నరసన్న, విరుపాక్షి, రాజశేఖర్, ఉమాదేవి, నరసుబాయి, ప్రమీల, మహాలక్ష్మి, లక్ష్మీకళ,మద్దయ్య, హుస్సేని, హనుమంతరావు, విజయలక్ష్మి పార్వతీదేవి, రాఘవేంద్ర, ధర్మన్న, రామకృష్ణ, ఈరన్న, పరమేష్, వెంకటేశ్వర్లు, సుందర్ సి.సాగర్, ఎర్రి స్వామి, ఒకేషనల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నంద్యాల నగరంలో జరిగిన పోటీలలో విజేతలుగా గెలుపొంది, రాష్ట్ర స్థాయిలో పులివెందులలో అండర్ 14 విభాగంలో జరుగుతున్న పోటీలకు అలేఖ్య అను విద్యార్థిని, అండర్ 17 విభాగంలో కాకినాడలో జరగబోయే పోటీలకు సరస్వతి, లింగమూర్తి అను విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రంగన్న తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రంగన్న మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ విద్యార్థులు యొక్క నైపుణ్యతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభను చూపి పాఠశాలకు,గ్రామానికి, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చి జాతీయ పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. విద్యా ర్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఈరన్నను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసి టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నందవరం: ఇటీ వలే నందవరం మండల నూతన ఎస్ఐగా బాధ్య తలు స్వీకరించిన తిమ్మ రెడ్డిని పోనకలదిన్నె గ్రామ టిడిపి నాయకులు శ్రీరాములు, లక్ష్మీ కాంత్‌లు మర్యాద పూర్వ కంగా కలసిన శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం కోసం పోలిస్ స్టేషను కు వచ్చిన బాధితులకు జాప్యం జరగకుండా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని, భద్రత విషయంలో రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించి, గ్రామాలలో ప్రశాంత వాతావరణము నెలకొనే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు, కృష్ణ, అంజి, తిమ్మారెడ్డి, నరసింహులు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధే ధ్యేయం : ట్రైనీ కలెక్టర్‌లు

విశాలాంధ్ర - హెూళగుంద: గ్రామీణాభివృద్ధి తమ ధ్యేయమని ట్రైనీ ఐఏఎస్‌లు అన్నారు. కర్నూలు జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలం ఆపరేషన్ బ్లాక్ పథకంలో ఎంపికైనందున గ్రామీణ సమస్యలను అధ్యయనం చేయడానికి ట్రైనింగ్ ఐఏఎస్లు శివ సింగ్, శివాని, శివానంద, మైకేల్, నిదియా, ఆల్ఫ్రెడ్ శనివారం హెూళగుందకు వచ్చారు. పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్ ట్రైన్ ఐఏఎస్ లకు పూల గుచ్చాలు ఇచ్చి స్వాగతించారు. ట్రైనీ ఐఏఎస్లు విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి మా ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను మూడు రోజులపాటు అధ్యయనం చేసి వెళతామమన్నారు.

వైద్య ఉద్యోగులు శిక్షణ పొందడానికి వెసులుబాటు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల బ్రాంచ్‌నందు శని వారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖ అధ్య క్షుడు బాలు నాయక్ మాట్లా డుతూ ల్యాబ్ అటెండెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్ ఎక్స్‌రే టెక్నీషియన్ ఇన్‌సర్వీస్ కింద వైద్య ఉద్యోగులకు ట్రైనింగ్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ నెల 21వ తేదీలోపు అప్లయ్ చేసుకోవాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా ఈ ట్రైనింగ్ తెచ్చినందుకు వైద్య ఉద్యోగులకు తెలియజేశామన్నారు. గతంలో ఎంఎన్‌టిఎస్, అదనపు హెచ్ఆర్ఏ తీసివేశారని, మరలలా అదనపు హెచ్ఆర్‌సీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ నాయకులు డీఎంఐకి కలిసి వినతి పత్రం ఇచ్చాము డీఎంఈ అదనపు హెచ్ఆర్ఏ ఇస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ ద్వారా త్వరలో సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో శాఖ సెక్రెటరీ ఖాజామొద్దీన్, యూనియన్ నాయకులు హరిచంద్ర నాయుడు శశి రెడ్డి, సుశీలమ్మ, భాగ్యమ్మ, రామేశ్వరమ్మ, రమేష్, ఉరుకుంద య్యా, నరసింహులు, శ్రీనివాసులు, గీతా కళ్యాణి, జయలక్ష్మిలు పాల్గొన్నారు.

రహదారుల విస్తరణ పనులకు సహకరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా నోచుకోని రహదారి విస్తరణలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంజనేయస్వామి ఆలయం వెనుక బైపాస్ రహదారి నిర్మాణం పూర్త యిందని, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో ఆక్రమణలను తొల గించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పెద్ద మార్కెట్ వరకు విస్తరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. నందికొట్కూరు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తాజాగా మెడికల్ కాలేజీ మలుపు వద్ద విస్తరణకు మార్గం సుగమం అయిందన్నారు. స్వచ్ఛందంగా మసీదు కమిటీ వారు దుకాణాలను తొలగించుకోవడం ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు ఆస్తి కోల్పోయే బాధితులతో మంత్రి టీజీ భరత్ సమావేశం నిర్వహించగా, ఇప్పటివరకు 25 మంది పత్రాలు బాధితులు సమర్పించి, అంగీకారం తెలపడం అభినందనీయమని కమిషనర్ అన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : కంబాలపాడు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించి వైద్య పరీ క్షలు నిర్వహించినట్లు డాక్టర్ సురేష్ కుమార్ శనివారం తెలిపారు. అనంతరం ఆయన తెలుపుతూ ఎస్సీ హాస్టల్ నందు దాదాపు 200 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వర్షాలు అధికంగా పడడంతో విద్యా ర్థులకు దగ్గు, జలుబు, జ్వరం, అలర్జీ తరచుగా వస్తున్నాయన్నారు దీంతో క్రిష్ణగిరి మెడికల్ అధికారులు ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అంటు వ్యాధులు రాకుండగా తగు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. వార్డెన్ వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : చౌకధరల దుకాణాల డీలర్లందరూ కార్డుదారులకు నిత్యవసర సరుకులు అందించే రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించాలని ఆర్ఐ అశోక్ కుమార్ అన్నారు. శనివారం కోడుమూరు మండల ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ శనివారం మండలంలోని మెరుగుదొడ్డి, పులకుర్తి, కోడుమూరు గ్రామాలలో రేషన్ దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పదికి పైగా రేషన్ దుకాణాలను సందర్శించి, స్టాక్ బోర్డులు, ఈ-పాస్ మిషన్ సరుకుల వివరాలు, ఆర్వో బిల్లులు తదితర రికార్డులను సవివరంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో వీఆర్వో వరమేష్, డీలర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్‌లో ఏపీఎంఎస్ పత్తికొండ విజయకేతనం

విశాలాంధ్ర-పత్తికొండ: జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్‌లో ఏపీఎంఎస్ పత్తికొండ ఐటీ, ఐటీఈఎస్ ట్రేడ్ వొకేషనల్ విభాగం అద్భుతమైన ప్రతిభ కనబరిచి రెండవ బహుమతిని సాధించింది. జిల్లాలో మొత్తం 300కుపైగా ప్రాజెక్టులు పోటీలో పాల్గొనగా, ఏపీఎంఎస్ పత్తికొండ విద్యార్థులు రూపొందించిన క్యూఆర్ కోడ్ అటెండెన్స్ సిస్టమ్ ప్రాజెక్ట్ రెండవ స్థానాన్ని దక్కించుకుంది. ఈ ప్రాజెక్ట్‌ను 12వ తరగతి విద్యా ర్థులు సాయి సిద్ధార్థ, వంశీ కృష్ణ రూపొందించగా, వీరికి ట్రైనర్ ఇ.శివ ప్రసాద్ సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు. విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ విక్టర్ శామ్యూల్, రేష్మా కౌసర్, ఖాజా మొయి నుద్దీన్, ఎస్ రాజు, పీడీ రాజశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

మండలంలో ట్రైనీ కలెక్టర్లు

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల తహసీల్దార్ కార్యాలయానికి ట్రైనీ కలెక్టర్లు వచ్చారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయము నందు మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ మాట్లాడుతూ ట్రైనింగ్‌లో భాగంగా ఐదుగురు ట్రైనింగ్ కలెక్టర్లుగా వచ్చినట్లు తెలిపారు. ఈ ఐదుగురు ట్రైనింగ్ కలెక్టర్లు మండలంలో మూడు రోజులపాటు పర్యటించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంతోపాటు, మండలంలోని నగరడోన, బంటన హాల్ గ్రామ పంచాయతీల నందు పలు అంశాలపై ప్రజల మధ్య పర్యటిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఇంచార్జీ తహసీల్దారు ఇజాజ్ అహ్మద్, చిప్పగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప, ఆంజనేయులు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

మెడిల్యాబ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని ట్యాంక్ బండ్ రోడ్డులో శుక్ర వారం ఆర్ఎస్ ల్యాబ్ టెక్నీషియన్ కృపాసాగర్ (40) ల్యాబ్‌లో ఉరి వేసు కొని ఆత్మహత్య చేసుకు న్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. లక్ష్మీపేటకు చెందిన రత్నమ్మ కుమారుడు కృపాసాగం ట్యాంక్ బండ్ రోడ్డు గుడ్‌షెప్పర్డ్ స్కూల్ ఎదురుగా ఎస్ఆర్ ల్యాబ్ పెట్టు కొని జీవనం సాగిస్తున్నాడు. ఇదే ల్యాబ్‌లో పనిచేస్తున్న నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన యేసయ్య, దేవమణిల కుమార్తె సుభాషిణిని ఈ ఏడాది ఆగష్టు నెలలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్య, భర్తలు ల్యాబ్‌లో కాపురం ఉంటున్నారు. తిరుపతికి వెళ్తున్నాని భార్యను పుట్టింటికి పంపించాడు. భార్య మధ్యాహ్నం నుంచి ఫోన్ చేస్తుండగా లిఫ్ట్ చేయక పోవటంతో అనుమానం వచ్చి చూడగా ఇంటికి లోపల లాక్ వేసి ఉండటంతో పగలగొట్టి చూడగా ఫ్యాన్ ఉండే ఇనుప కడ్డీకి పంచ, టవల్ జాయింట్ చేసుకొని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన ప్రియురాలు వేధింపులు తాళలేకనే తన భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య సుభాషిణి ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ కిష్టప్ప నాయక్, కానిస్టేబుల్ రంగన్న పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని టౌన్ సీఐ వి.శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు.

నేడు రైతు కార్తీక వనభోజనం

విశాలాంధ్ర-పత్తికొండ: ఏపీ రైతు సంఘం ఆధ్వ ర్యంలో నేడు మండలంలోని మండగిరి రామలింగే శ్వర దేవాలయం ఆవరణంలో నిర్వహించే రైతు కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్ర కుమా ర్‌లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే రైతు కార్తీక వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకృతి వ్యవసాయ రంగ నిపుణులు గంగాధరం, ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడులు హాజరవు తారని తెలిపారు. వ్యవసాయంలో మెలుకువలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మేలు రకమైన విత్తనాలు, పరపతి సౌకర్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. రైతు కార్తీక వనభోజనం కార్యక్రమానికి పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, పట్టణ కార్యదర్శి రామాం జనేయులు, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి, ఖాసీం, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల ఎస్టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర - ఆలూరు: ఆలూరు మండల ఎస్టీయూ కార్యవర్గ సమావేశం శనివారం ఏపీ మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పి.సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టీయూ రాష్ట్ర నాయకులు బంటనహల్ నాగరాజు పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యా యులకు టెట్ నుండి మినహాయింపు కల్పించాలని, పెండింగ్ బకాయిలు, డీఈ బిల్లులు చెల్లించాలని, కొత్త పీఆర్సీ కమిటీని ప్రభుత్వం వెంటనే నియమిం చాలని డిమాండ్ చేశారు. మండల నూతన కమిటీ అధ్యక్షుడి కె.మౌళేష్, ప్రధాన కార్యదర్శిగా వై.సతీష్, ఆర్థిక కార్యదర్శిగా ఎస్.బి.సుధారాణి, మహిళా కన్వీ నర్‌గా ఎం.సుజాత, సీపీఎస్ కన్వీనర్‌గా కె.కృష్ణ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు కౌన్సిలర్లుగా ఉరుకుంద, నాగరాజు, రామకృష్ణ, సురేంద్ర, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయ కులు రామకృష్ణారెడ్డి, రవిశంకర్, సుధాకర్, ఈరన్న, హనుమంతప్ప, మహేంద్ర, నాగలింగప్ప, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి : ఎస్సై

విశాలాంధ్ర - గూడూరు: నగర పంచాయతీలో ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపా రస్తులు సహకరించాలని ఎస్సై హనుమంత రెడ్డి తెలిపారు. శనివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ ఆధ్వర్యంలో గూడూరు ఆటో యూనియన్ నాయ కులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై హను మంత రెడ్డిని మర్యాద పూర్వగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధన ప్రకారమే ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకొని వాహనాలు నడపాలన్నారు. గూడూరు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే చట్టపరంగా కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు, వీధి వ్యాపా రస్తులు ప్రజలకు ఇబ్బంది లేకుండా కార్యకలాపాలను కొనసాగించాలని, విరుద్ధంగా వ్యవ హరించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ఎస్సైను కలిసిన వారిలో సీపీఐ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఓబులేసు, ఆటో వర్కర్స్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు.

విలేఖరులు కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిలో పని చేయుటకు కల్లూరు, కర్నూలు క్రైం, కర్నూలు జిల్లా పరిషత్, మద్దికెర, తుగ్గలి, కోసిగి, హొళహర్వి మండలాల్లో పని చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అభ్యర్థులు కనీసం ఇంటర్‌మీడియట్ పాసై, తెలుగుపై మంచి పట్టు కలిగిన వారు అర్హులు. గతంలో విలేకరిగా పని చేసిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడును. ఆసక్తి గల యువకులు కర్నూలు విశాలాంధ్ర జాతీయ దినపత్రి ఎడిషన్ కార్యాలయానికి బయోడేటా తీసుకొని తీసుకుని స్వయంగా వచ్చి సంప్రదించగలరు.

వివరాల కోసం

9492718399, 9491341661

నెంబర్‌లను సంప్రదించగలరు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలని దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు అన్నారు. నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ వనభోజన కార్యక్రమాన్ని శనివారం బి.తాండ్రపాడులోని ఆ సంస్థ కార్యాలయం నోప భవన్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు మాట్లాడుతూ ప్రజలు శాంతియుత జీవనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. నోప ప్రధాన కార్యదర్శి అనుగొండ ఎం.మద్దిలేటి, మాజీ అధ్యక్షులు డాక్టర్ సీహెచ్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.ధన విజయుడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎం సుబ్బారాయుడులు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు ఈ సంవత్సరం 36 మంది ఉద్యోగాలను సాధించడం కులానికి గర్వకారణమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని అన్ని రకాల ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి, నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీపురం ఎం.రాఘవేంద్ర, వసువుల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎం.మధు, దేవరకొండ సంఘం అధ్యక్షులు ఎం.పుల్లయ్య, పత్తికొండ అధ్యక్షులు ఎం.చంద్ర శేఖర్, ఎమ్మిగనూరు అధ్యక్షులు ఎం.ఎల్.గిడ్డయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వీవనగండ్ల రాజశేఖర్, నూతనపల్లి శేఖర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సంపత్ కుమార్, ఎం.మల్లికార్జున, బిజినవేముల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన జీవో నంబరు 36ను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్ధన, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర కౌన్సిలర్ బాబయ్య అధ్యక్షతన జరిగిన ఎమ్మిగనూరు, మంత్రాలయం తాలూకాల పరిధిలోని ఆరు మండలాల వార్షిక కౌన్సిల్ సమావేశంలో రాబోవు రెండేళ్లకు నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్ధన, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ రంగా వివిధ సమస్యలపై మాట్లాడుతూ టెట్ పై స్పందించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 2010 ముందు నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 36ను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో వలన రాష్ట్రంలో సుమారు ఒక్క లక్ష యాభై వేల మంది ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఆందోళనలో ఉన్నారని, ఉపాధ్యా యుల 20 నుంచి 25 ఏళ్ల సర్వీస్ ముందు టెట్ ఏ పాటిదని సూచించారు. 50 ఏళ్ల వయసు దాటిన ఉపాధ్యాయులు ఒకవైపు విద్యార్థులకు బోధన చేస్తూ మరొకవైపు టెట్‌కు ప్రిపేర్ కావడం వలన ఉపాధ్యాయులలో మానసిక ఒత్తిడి ఎక్కువై విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రద్దుకై ఇప్పటికే ఎస్టీయూ సహా పలు ఉపాధ్యాయ సంఘాలు సుప్రీం కోర్టు నందు రివ్యూ పిటిషన్ దాఖలు చేశాయని, రాష్ట్ర ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ నందలి 23వ సెక్షన్‌ను సవరించే విధంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ నందలి సెక్షన్ 23ను సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని లేనిపక్షంలో ఉపాధ్యాయుల వ్యతిరేకతను ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, సరెండర్ లీవు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వపు కార్యదర్శులు జి.నాగరాజు, బసవరాజు, ప్రసన్నరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, తిమ్మరాజు, రామచంద్ర, సీనియర్ నాయకులు లక్ష్మన్న, వెంకట్రాముడు, షరీఫ్, రాజశేఖర్, ఈశ్వరప్ప, గురు సాగర్, సురేష్, తులసి రామ్, రాముడు, చిన్న తిమ్మన్న, శంకర్, లక్ష్మణ్, రంగ స్వామి, రంగన్న, రంజాన్, వీరేష్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా భక్తి కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం భక్తి కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ఐ బసవన్న గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొని, భక్తి కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రవి, రామకృష్ణ, లింగప్ప, జూనియర్ అసిస్టెంట్ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ మహేంద్ర, తలారి తిమ్మప్ప, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గూడూరు: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో భక్త కనకదాసు జయంతి వేడుకలను కురువ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం పెంచికలపాడు గ్రామంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వెంకటరాముడు ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మద్దిలేటి, టీడీపీ నేతలు నాగేష్, కర్ణ యుగంధర్, తిప్పన్న, శివన్న, రాజశేఖర్, మహేష్, చంద్రశేఖర్, నాగసుంకయ్య, గోపాల్, శేఖర్, గోవిందు, శ్రీనివాసులు, నాలాపురం యుగంధర్, ప్లంబర్ శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆలూరు: భక్తి మార్గం ద్వారా సమాజంలో సమానత్వం, సాత్వికత, మానవతా విలువలను ప్రబోధించిన దశశ్రేష్ఠుడు భక్త కనకదాసు 538వ జయంతి జరుపుకున్నారు. శనివారం హాళహర్వి మండలం నిట్రావట్టి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి, హారతులు అర్పించి, పూజలు చేశారు.

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో భక్త కనకదాసు జయంతి వేడుకలను కురువ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం పెంచికలపాడు గ్రామంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ కె వెంకటరాముడు ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎంపీటీసీ మద్దిలేటి, టిడిపి నేతలు నాగేష్, కర్ణ యుగంధర్, తిప్పన్న, శివన్న, రాజశేఖర్, మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఎస్సై దిలీప్ కుమార్ గురజాల ఆధ్వర్యంలో శనివారంభక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా కనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎస్సైదిలీప్ కుమార్ గురజాల మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, స్వర కర్తగా, తన కీర్తలను, రచనాలతో, సమాజంలో అసమానతులు, కుల వ్యవస్థపై ప్రజల్లో చైతన్య పరిచిన వ్యక్తి శ్రీ భక్త కనకదాసు అన్నారు. ఎస్సై దిలీప్ కుమార్ గురజాల, కానిస్టేబుల్ చంద్ర సార్, మాదాసి మాదారి కురువ సంఘం మండల అధ్యక్షులు గర్జప్ప, సంఘం నాయకులు సిద్ధప్ప, మంజునాథ్ గౌడ్, నేరగాల్ల, చిన్నట ఆంజనేయ, గదిలింగ, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

సీబీఎస్ఈ రీజినల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో మెరిసిన రిడ్జ్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రిడ్జ్ స్కూల్ విద్యార్థులు రూపొందించిన వినూత్న సైన్స్ ప్రాజెక్ట్ బ్రెయినీ బ్యాగ్ విశాఖపట్నంలో జరిగిన సీబీఎస్ఈ రీజినల్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచి నేషనల్ లెవల్‌కి ఎంపిక అయింది. ఈ బ్రెయినీ బ్యాగ్ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం పిల్లలు పాఠశాలకు మోసుకెళ్లే అధిక బరువైన బ్యాగ్‌ల వల్ల కలిగే శరీర వంకరలు (డీఫార్మిటీలు)ను తగ్గించడం మాత్రమే కాకుండా, విద్యార్థుల భంగిమ (పోశ్చర్) సరిగా లేనప్పుడు హెచ్చరిక ఇవ్వడం ద్వారా వారిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం. సాంకేతికతను సౌకర్యంతో మేళవిస్తూ, ఈ స్మార్ట్ బ్యాగ్ బరువును సమానంగా పంపిణీ చేయడంతో పాటు, సెన్సర్ల ద్వారా విద్యార్థి తగిన రీతిలో బ్యాగ్ మోస్తున్నాడో లేదో గుర్తించి అలర్ట్ చేస్తుంది.గ్రేడ్ 8 విద్యార్థులు ఎస్.చారితా, జి. తాన్విస్రీ సృజనాత్మక ఆలోచనతో, సమాజానికి ఉపయోగపడే పరిష్కారం అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. ఇది రిడ్జ్ స్కూల్ ప్రోత్సహించే శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ విజయానికి మార్గదర్శకులైన సీతా మహాలక్ష్మి, మహాలక్ష్మి, హరికృష్ణ, మరియు సుల్తాన్ బాషల నిబద్ధత, సాంకేతిక మార్గదర్శనం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసింది.సీఈఓ గోపీనాథ్ గుదూరి, కో-సీఈఓ సౌమ్య గోపీనాథ్, డీన్ పి.కె.రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్ మాథ్యూస్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. వారి సృజనాత్మకతను, కృషిని, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రశంసిస్తూ, రిడ్జ్ స్కూల్‌కు ఈ విజయం గర్వకారణమన్నారు. ఈ విజయంతో రిడ్జ్ స్కూల్ ఎస్‌టిఇఎమ్ ఆధారిత విద్య, ఆవిష్కరణ, అనుభవాత్మక అభ్యాసం పట్ల తన అంకితభావాన్ని మరొక్కసారి నిరూపించింది.

డీఎస్సీలో ఎన్నికైన నూతన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర - బనగానపల్లె: విద్యార్థుల బంగారు భవిష్యత్తును నూతన ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాసులు, ఆపస్ ఉపాధ్యక్షుడు గెలవాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నూతన డీఎస్సీ ఎన్నికైనటువంటి 25 మంది ఉపాధ్యాయులను, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను ఆపస్ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించింది. మండల విద్యాధికారి శ్రీనివాసులు, ఆపస్ ఉపాధ్యక్షులు గెలగాని ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు చాలా పేద కుటుంబాలకు చెందిన వారు వస్తారని వారికి మంచి విద్యతో పాటు మంచి క్రమశిక్షణ నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని విద్యార్థులకు మంచి విద్య బోధన అందించాలని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ మండల ప్రధాన కార్యదర్శి సి.సుదర్శన్, మండల అధ్యక్షులు నరేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఖాదర్ బాషా, మధు భాస్కర్ నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు బాప్తిస్టు చర్చి వద్ద నూతన ట్రాన్స్‌ఫారం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల తెలుగు బాప్తిస్టు చర్చి వద్ద రూ.10 లక్షలతో నూతన ట్రాన్స్‌ఫారాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని 27వ వార్డు ఎబిఎం తెలుగు బాప్టిస్ట్ చర్చి వద్ద దేవనగర్ ప్రజలు ఎన్నో ఏళ్లుగాలో వోల్టేజ్ కారణంతో తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో నూతన ట్రాన్స్ ఫారాన్ని ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఇటీవల వార్డు పర్యటనలో భాగంగా ఈ ప్రాంతానికి చేరుకోవడంతో ప్రజలు లోవోల్టేజ్ సమస్య నుండి రక్షించాలని కోరడంతో తక్షణం స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి రూ.10లక్షల నిధులతో నూతన ట్రాన్స్‌ఫారంతో పాటు నూతన వీధి స్థంబాలు, లైట్లు ఏర్పాటు చేయించామన్నారు. ఇటీవల 32లక్షల రూపాయల నిధులతో దేవనగర్ వార్డు ప్రజల కోసం నూతన రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, ముత్యాల ప్రభాకర్, దేవనగర్ ఖాజా, మాజీ కౌన్సిలర్ కృపాకర్, అజ్మీర్, టీడీపీ నాయకులు వాకా వరప్రసాద్, కామిని మల్లి, జోసెఫ్, షేక్షవలి, విద్యుత్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కనకవీడులో ఘనంగా భక్త కనకదాసు జయంతి

విశాలాంధ్ర - నందవరం: మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతిని గ్రామ టిడిపి కార్యాలయం నందు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కనకవీడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు డబ్బా ఈరన్న చిత్ర పటానికి పూలమాల చేసి, నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్త కనకదాసు కులమతాలకు అతీతంగా సమాజాభివృద్ధికి పాటుపడ్డారని, భక్త కనకదాసు వంటి ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాసు పేరు పొందారన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - సి.బెళగల్ : అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని బెలగల్ ఎస్సై వేణుగోపాలరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుండ్రే వుల గ్రామంలో ఎస్సై వేణుగోపాల్ రాజు తన సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, మహిళల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. చట్టానికి ఎవరు చుట్టాలు కాదని, ఎవరు ఎలాంటి తప్పులు చేయకుండా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలందరూ సమన్వయంతో ఉండాలని, గ్రామంలో ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కురువల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు అని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఏపీ కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి, చిన్నతుంబళం, ముచ్చిగిరి, పెద్దకడబూరు గ్రామాలలో కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

హోరాహోరీగా పొట్టేళ్ల పందేలు: శ్రీ భక్త కనకదాసు జయంతిని పురస్కరించుకుని కురువ సంఘం ఆధ్వర్యంలో నల్ల, నట్టు పొట్టేళ్లకు వేరు వేరుగా పందేలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పొట్టేళ్లు హోరాహోరీగా పోట్లాడాయి. నల్ల పొట్టేళ్ల పందెంలో ఉరుకుంద గ్రామానికి చెందిన రాయన్న గ్రూపు బీమా పొట్టేళు ప్రథమ స్థానంలో నిలువగా, పెద్దకడబూరుకు చెందిన బల్ల పొట్టేళు ద్వితీయ స్థానంలోను, గడివేములకు చెందిన పెద్ద నరసప్ప పొట్టేళు తృతీయ స్థానంలో నిలిచాయి. నట్టు పొట్టేళ్ల పందెంలో ఏటిగడ్డ పులి పొట్టేళు ప్రథమ స్థానంలో నిలువగా, నందికొట్కూరుకు చెందిన ఓబన్న పొట్టేళు ద్వితీయ స్థానం నిలిచాయి. నల్ల పొట్టేళ్ల పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన బీమా పొట్టేళుకు మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి తరుపున మంచాల సొసైటీ రామకృష్ణారెడ్డి రూ.20 వేలు నగదును అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన బల్ల పొట్టేళుకు టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున రూ.10 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన పెద్ద నరసప్ప పొట్టేళుకు వైసీపీ మైనారిటీ నాయకులు గూడుబాష రూ.5 వేలు నగదును అందజేశారు. నట్టు పొట్టేళ్ల పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏటిగడ్డ పులికి టీడీపీ నాయకులు దిట్టికాటి విరుపాక్షి రూ.15 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఓబన్న పొట్టేళుకు ఏపీ కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న రూ.10 వేలు నగదును అందజేశారు. టీడీపీ నాయకులు తలారి అంజీ, సత్యన్న గౌడ్, సొంటెన్న, శివ, డీలర్ నరసింహులు, నాగప్ప, గుడిసె నరసింహులు, డి.దేవేంద్ర, వీరనాగుడు, ఆర్గనైజర్లు విక్రమ్, రామాంజనేయులు, రవి, రాజు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలో స్థానిక ఉర్దూ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెడ్‌మాస్టర్ కోటప్ప, ఉపాధ్యాయులు రోహిణి కుమారి, నిసార్‌అహ్మద్, అంబయ్య, నాగరాజు, అబ్దుల్ కలాం, అబ్దుల్లాజీ, చాంద్ బాష, జహీరా మోబినా, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సీజనల్ హాస్టల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-2 గాజుల రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం మండలంలోని నలకదొడ్డి, కోతి రాళ్ల, దేవనబండ, దూదే కొండ గ్రామాలలో సీజనల్ హాస్టల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను తమ వెంట వలసలకు తీసుకువెళ్లకుండా గ్రామాల్లోనే ఉంటూ చదువుకునే విధంగా సీజనల్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, జాకీర్ హుస్సేన్, ఉపేంద్ర, ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్‌లు పులి రంగడు, ప్రకాష్, రంగమ్మ, లింగన్న, ఆయా గ్రామాల నాయకులు బత్తిన రఘు శేఖర్, రాజశేఖర్, హరి, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని డాక్టర్ శివారెడ్డి కాలనీలో వెలసిన శ్రీ సత్యసాయి మందిరంలో పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జన్మదిన ఆరాధనోత్సవాలు ఘనంగా మొదలైనాయి. భగవాన్ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో అఖండ భజన శనివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమైన అఖండ భజన కార్యక్ర మానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆదివారం సాయం త్రం ఆరు గంటల వరకు అఖండ భజన, వేద పారాయణం వంటి భక్తి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు డాక్టర్ శివారెడ్డి, రంగారెడ్డి తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతాబ్ది ఉత్స వాలు 140 దేశాలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. ఆదివారం సత్యసాయి మందిరం వద్ద పట్టణంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

స్కిల్ నైపుణ్యాల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్కిల్ నైపుణ్యాల ప్రదర్శనలో ప్రతిభ కనబరచారని హెచ్ఎం జీవయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన హరిణి,స్నేహలత, సునీత, ధనూష్‌లు స్కిల్ నైపుణ్యాలకు సంబంధించిన నమూనాలు ప్రదర్శించి వివరించారు. వాటిపై పలువురు ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రసంసా పత్రాలను అందజేసారు. విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన బాలయ్య, జీవీకే రెడ్డిలను హెచ్ఎం జీవయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

చిల్డ్రన్స్ డే రోజున ఎస్ఏ-1 పరీక్షలు సరికాదు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: చిల్డ్రన్స్ డే రోజున ఎస్ఏ-1 పరీక్షలు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ పాషా, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అబులైజ్ అన్నారు. నంద్యాలలోని ఆల్ మేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఎస్ఏ-1 పరీక్షలను ఉన్నత పాఠశాలలకు ఈనెల 10 నుంచి, ప్రాథమిక విద్యార్థులకు ఈనెల 12 నుంచి నిర్వ హించాలని ప్రకటించిందన్నారు. 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, జాతీయ విద్యా దినోత్సవం, 14న చిల్డ్రన్స్ డే ఉందన్నారు. ఆయా తేదీల్లో పరీక్షలు నిర్వహించడం తగదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, సైఫుల్లా, అమీరుద్దీన్ పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ

విశాలాంధ్ర-అవుకు: శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం సహస్రదీపాలంకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంకాలము మహిళలు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకొని దీపాలను వెలిగించి సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం దీపాల వెలుగులో దేదీప్యమనంగా వెలిగిపోయింది. అనంతరము జ్వాలాతోరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ స్వామి భజన బృందం సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.